క్లుప్తంగా

పాఠశాలల తనిఖీ



మొగుళ్లపల్లి: మండలంలోని కొరికిశాల గ్రామంలోని మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ పాఠశాలలను తహసీల్దార్ సునీత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. వంటశాలలో నాణ్యమైన సరుకులు, కూరగాయలు సక్రమంగా లేక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఆమె వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రాజమౌళికి సన్మానం



రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట ఉన్నత పాఠశాలలో జిల్లాలో ఉత్తమ క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌గా అవార్డు పొందిన బుర్రి రాజమౌళిని ప్రధానోపాధ్యాయుడు ఓంటేరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు రాజమౌళి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి'

ఎస్ఎస్‌తాడ్వాయి: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొల్లు రమేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం మేడారం సమ్మక్క- సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ చీఫ్ పదవి మహేశ్‌కుమార్‌గౌడ్‌కు రావాలని వనదేవతలకు మొక్కుకున్న మొక్కు నెరవేరడంతో అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

ఆర్థికసాయం



టేకుమట్ల: మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన పైడిపెల్లి సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని గౌడ సంఘం మండల నాయకులు మంగళవారం పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.14వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కును అందించారు. ఆర్థిక సాయంలో రూ.3000లను అందించిన ఎస్సై కృష్ణప్రసాద్‌గౌడ్‌కు గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నేరేళ్ల రామకృష్ణగౌడ్, బండి శ్రీనివాస్, బొల్లికొండ రాజయ్య, రాజయ్య, స్వామి, సురేష్, రాము, శ్రీనివాస్, రాజయ్య, కిరణ్, వెంకటేష్, హరీష్, కుమార్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



మొగుళ్లపల్లి: మండలంలోని ముల్కలపల్లి గ్రామానికి చెందిన ఆషాడపు ఐలుమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు మంగళవారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

భూపాలపల్లి రూరల్: చిట్యాల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన సతీష్ అదృశ్యమై సోమవారం భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి(ఎస్ఎం) గ్రామ శివారులోని దొమ్మటిపల్లి చెరువు సమీపంలో శవమై కనిపించాడు. మృతుడి బంధువులు, భూపాలపల్లి పోలీసుల కథనం ప్రకారం.. చిట్యాల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన సతీశ్ (34) కుటుంబ కలహాలతో గత మూడు రోజులుగా ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు సతీష్ కనబడుటం లేదని ఆదివారం సాయంత్రం చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి (ఎస్ఎం) శివారు దొమ్మటిపల్లి చెరువు సమీపంలో వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతులకు సతీశ్ శవమై కనిపించాడు. రైతులు పోలీసులకు, మృతుడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు చర్చించుకోవడం జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి పోలీసులు తెలిపారు.

పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ



మహదేవపూర్‌లో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కాటారం: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ అని పలువురు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడలిలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ పోరాట పటిమ గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పున్నం శంకర్, సతీశ్, సుమన్, అశోక్, రజనీకాంత్, కల్లగుంట సురేశ్, పైడాకుల సురేశ్, మహేందర్, పవన్, హరీశ్, శ్రీనివాస్, దేవయ్య, రమేశ్ పాల్గొన్నారు.

మల్హర్: తెలంగాణ సాయుధ పోరాట ధీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి మండలంలోని తాడిచర్ల, కొయ్యూరు గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిచర్లలో ఐలమ్మ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు పావిరాల ఓదేలు, ఉపాధ్యక్షుడు కనుకల రాకేష్‌లు మాట్లాడుతూ.. ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో విప్లవాగ్నిగా నిలిచి నిజాం నవాబు గుండెల్లో వణుకు పుట్టించిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, పోచమల్లయ్య, కిరణ్, సత్తయ్య, చంద్రయ్య,మొగిళి, సమ్మయ్య, సదానందం, రాజబాబు, ఓదేలు, సాంబయ్య, కిరణ్‌స తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని రజక సంఘం మండల అధ్యక్షుడు ముసాపూరి కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ భుమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుల కిరణ్, నాయకులు పాండ్రాల స్వామి, ముసాపూరి రవీందర్, కిషన్, గంగాధరి శ్రీనివాస్, మల్లేష్, సతీష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రి ఎదుట చాకలి ఐలమ్మ వర్ధంతిని రజక సంఘం నాయకులు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆస్పత్రి సుపరింటెండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రజక సంఘ నాయకులు చెన్నూరి వెంకటయ్య ఆధ్వర్యంలో నాయకులు ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నూరి వెంకటయ్య మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమానికి పునాది వేసిందని రాజకార్ల కాలం నుంచి అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో త్యాగాలు చేసి వీరవనితగా పేరుగాంచిందన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ రజక సంఘం అధ్యక్షుడు చెన్నూరి రాజు, ఉపాధ్యక్షుడు చెన్నూరి శివకుమార్, కనుకుల మధునయ్య, చెన్నూరి లక్ష్మయ్య, బోనగిరి చంద్రయ్య, రాములు, సంతోష్, చంద్రశేఖర్, హరీశ్ కుమార్, రాజు, నరేష్, దేవేందర్, సాయి కృష్ణ, మహేశ్, రవికుమార్, సాయి కిశోర్ పాల్గొన్నారు.



కాటారం: ఐలమ్మ విగ్రహం వద్ద..



తాడిచర్లలో..



చిట్యాలలో..

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



రేగులగూడెంలో కేడీసీఎంఎస్ పాయింట్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

కాటారం: ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్ అన్నారు. మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలు, ఎరువుల కేంద్రాలు, పలు డీసీఎంఎస్, కేడీసీఎంఎస్, పీఏసీఎస్ కేంద్రాలను మంగళవారం ఏడీఏ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ వివరాలు, విక్రయ రిజిస్టర్లు, సంబంధిత పత్రాలను పరిశీలించారు. రైతు సేవాకేంద్రాలైన డీసీఎంఎస్, కేడీసీఎంఎస్, పీఏసీఎస్ ద్వారా రైతులకు సేవలు అందించాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని బ్లాక్ మార్కెట్‌కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వ్యవసాయాధికారిని పూర్ణిమ, ఏఈఓ రాజన్న ఉన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన

టేకుమట్ల: గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన అన్నారు. మండలంలోని సోమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ తిరుపతమ్మ పోషణ మాసోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సరోజన హాజరై మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల పుట్టిన, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణ కరపత్రాల ఆవిష్కరణ

భూపాలపల్లి అర్బన్: సింగరేణి బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ కరపత్రాలను మంగళవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించినట్లు పార్టీ మండల కార్యదర్శి వెలిశెట్టి రాజయ్య తెలిపారు. కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే కాలంలో సింగరేణి సంస్థ మూతపడే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. సింగరేణి పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రజాక్, శేఖర్, గీత, సుష్మితలు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



భూపాలపల్లి రూరల్: పరీక్షలు చేస్తున్న వైద్యులు

కాటారం: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యులు గీత, వైద్య సిబ్బంది సూచించారు. మండల వైద్యా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఇబ్రహీంపల్లిలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు, వైద్య సిబ్బంది గ్రామాల్లో డ్రై డే నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, మురుగు నీటి నిల్వల నివారణ, సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సరళ, శారదతో పాటు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: మండలంలోని గుర్రంపేట ఎస్సీ కాలనీలో సోమవారం స్థానిక హెల్త్ ఉపకేంద్రంలో డాక్టర్ లోకప్రియ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరాలు, ఇతర వ్యాధులు రాకుండా ఉండడానికి వర్షాకాలంలో కలుషితమైన నీరు కాకుండా వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపులో ఏఎన్ఎం నర్సింగ్ సులోచన, ఆశ కార్యకర్తలు వసంత, సంధ్య, అనిత పాల్గొన్నారు.



కాటారం: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న నాయకులు

రేగొండ(కొత్తపల్లిగోరి) : కొత్తపల్లిగోరి మండల కేంద్రానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ తుమ్మనపల్లి మోహన్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీజేపీ మండల అధ్యక్షుడు సురుగురి రాజేందర్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, నిత్యావసర సరుకులు అందజేశారు. పరామర్శించిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు, రేగొండ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, నాయకులు సరోత్తంరెడ్డి, సయ్యద్ గాలిఫ్, అప్పని చంద్రమౌళి, బాబురావు, తిరుపతి రెడ్డి ఉన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీల ఎన్నిక



అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

చిట్యాల: పీఆర్‌టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సూదం సాంబమూర్తి, మండల అసోసియేట్ అధ్యక్షుడిగా సదానందం, ఉపాధ్యక్షురాలిగా పల్లవి, మహిళ కార్యదర్శిగా మోరిశెట్టి సుజాత, కార్యదర్శిగా రాజేంద్రప్రసాద్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్‌కుమార్, కృష్ణ, ఉర్మిళ రెడ్డి, వాసంతి, పింగిలి విజయపాల్‌రెడ్డి, రామనారాయణ, శ్రీనివాస్, గోవింద సత్యనారాయణ, లింగయ్య, నాగరాజు, సుధాకర్, మధుకర్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

టేకుమట్లలో..



హకీం, అధ్యక్షుడు



సునీల్, ప్రధాన కార్యదర్శి

టేకుమట్ల: పీఆర్‌టీయూ మండల కమిటీని మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్‌రెడ్డి, కుసునపు కిరణ్‌కుమార్, ఎన్నికల అధికారి కొండపర్తి హరిబాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ హకీం, ప్రధాన కార్యదర్శిగా పప్పుల సునీల్, మండల అసోసియేట్ అధ్యక్షుడిగా సోమిడి స్వామి, మండల కార్యదర్శిగా సంగినేని పృథ్విరాజ్‌ను ఎన్నుకున్నారు. అలాగే మహిళా ఉపాధ్యక్షురాలిగా వరికోలు ఉమాదేవిని నియమించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వర్గం రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ సుధాకర్, మియాపురం జగన్నాథం, తోట మహేందర్, రాజారెడ్డి, శ్రీరామారావు, ముత్యంరెడ్డి, అశోక్, వేణు, మేకల సదయ్య, రమేష్, రంగారెడ్డి, మోజే, ప్రకాశ్, రవీందర్, తిరుపతయ్య, ఫహీమ్, అనిత, అర్చన, రహీమా, శోభ, పోలు నాగరాజు, సుధాకర్, మధూకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గణపయ్యకు భక్తుల పూజలు



టేకుమట్ల: పూజలు చేస్తున్న వర్తక సంఘం నాయకులు



గర్మిళ్లపల్లిలో..

టేకుమట్ల: మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు మంగళవారం నాలుగవ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పూజలు నిర్వహించి, సాయంత్రం భజన కార్యక్రమాలను చేపట్టారు.

కొనసాగుతున్న పూజలు

కాటారం: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పూజలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడిని మంగళవారం నిర్వాహకులు తమలపాకులతో అలంకరించారు. గారెపల్లి రెడ్డిగాండ్ల సంఘం వినాయక మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. గారెపల్లి లక్ష్మీదేవర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద కొట్టె చంద్రయ్య జ్ఞాపకార్థం కుమారుడు కొట్టె శేఖర్-శంకరమ్మ దంపతులు, ఎర్రగుంటపల్లి గణేశ్ మండపం వద్ద గోనె రమాదేవి శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గారెపల్లిలో హమాలివాడలో మంథెన సురేశ్ సుస్మిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడుని నాల్గవ రోజు నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



టేకుమట్ల కృష్ణకాలనీలో..



లక్ష్మీదేవర ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న దాతలు, నిర్వాహకులు

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



మాట్లాడుతున్న డాక్టర్ మౌనిక

చిట్యాల: విద్యార్థులు పరీక్షలలో మార్కులు తగ్గినా ఏలాంటి పరిస్థితుల్లోనైనా మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఆత్మస్థైర్యంతో ముందుగు సాగాలని ఒడితల మెడికల్ ఆఫీసర్ ఆర్.మౌనిక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ ఆత్మహత్య నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మౌనిక హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని కోరారు. ఆత్మహత్యలు అనేవి దరిచేరకూడదని తెలిపారు. ఏమైన సమస్యలు వస్తే టోల్‌ఫ్రీ నంబర్ 14416కు డయల్ చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ బి.శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ యం.యుగేందర్, సంజీవ రెడ్డి, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాదాస్పద జీఓలను రద్దు చేయాలి



భూపాలపల్లి రూరల్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు



రేగొండలో..

భూపాలపల్లి రూరల్: విద్యుత్ సంస్థలో ప్రవేశ పెట్టిన వివాదాస్పద జీఓలను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ.. మంగళవారం తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్ఈ, డివిజన్ కార్యాలయం ఎదుట పలు డిమాండ్లతో కూడిన వాల్ పోస్టర్ ఆవిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిమెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మధుకర్, కార్యదర్శి రాంచందర్ మాట్లాడారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలన్నారు. నాయకులు పాల్గొన్నారు.

రేగొండ: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం పదోన్నతులను కొనసాగించాలని నిరసన కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మండల అధ్యక్ష, కార్యదర్శులు మధుకర్, రాంచందర్ ఆధ్వర్యంలో మంగళవారం సబ్‌స్టేషన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివాదస్పదమైన ఆర్డర్లను రద్దు చేయాలన్నారు. అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లనుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు చంద్రమౌళి, సత్యం, శ్రీనివాస్, దశరథం, ఓదెలు, రాహుల్, కిరణ్, రమేశ్, ప్రేమ్ కుమార్, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సామర్థ్యాలను పెంపొందించుకోవాలి



ఉన్నత పాఠశాలను సందర్శిస్తున్న భద్రయ్య

చిట్యాల: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించుకోవడం కోసం అభ్యసించిన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ, ప్రాథమిక పాఠశాలలోని పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రఘుపతి, సుమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.